లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారునికి గాయాలు

విశాలాంధ్ర-అనంతగిరి : ఘాట్ రోడ్డులో లారీ ఢీకొని ద్విచక్ర వాహన దారుడుకి తీవ్ర గాయాలు అయినట్లు తెలుస్తుంది అరకు నుంచి మైదాన ప్రాంతానికి వెళ్తున్న ప్రైవేటు లారీ కి మైదాన ప్రాంతం నుంచే ప్రైవేట్ ఉద్యోగ నిమిత్తం వెళ్తున్న శ్రీకాకుళం వ్యక్తికి గాయాలు అయినట్లు తెలిసింది హెయిర్ పిన్ బెండ్ వన్ సమీపంలో గల తోట వలస గ్రామం దగ్గర ఈ ప్రమాదం జరిగింది అదృష్టవశాత్తు ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగ లేదు బైక్ మాత్రం నుజ్జునుజ్జు అయ్యింది ఈప్రమాదంపై అనంతగిరి పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

చెరువు కొండమ్మ తల్లి నవరాత్రులు

విశాలాంధ్ర-జి.కె.వీధి : గూడెం కొత్త వీధి మండలం సంకాడా పంచాయతీ పరిధి వాసువాడ గ్రామంలో చెరువు కొండమ్మ తల్లి అమ్మవారి నవరాత్రులు సంబరాలు వైభవముగా జరుగుతున్నాయి. నవరాత్రుల సమయంలో భజన తో పాటు వలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వయంగా వెలిసిన అమ్మవారని, ఊర్లో పూర్వం నుంచి చెరువు కొండమ్మతల్లి కీ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతోపూజలు నిర్వహిస్తున్నారు.. కొంతమంది భక్తులు అమ్మవారి సన్నిధిలో దీక్షలో పాల్గొంటున్నారు. విశ్వహిందూ పరిషత్. జి చిన్న బాయ్, జి.రాజుబాబు, కె.అరుణ్ కుమార్, లక్ష్మణరావు, లోత శివయ్య పూజారి వాసువాడ, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

పీఎం జన్ మన్ గృహ లబ్దిదారులకు అవగాహన

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్తవీధి మండలం దుప్పులవాడ పంచాయతీ గుంద్ర బైలు గ్రామంలో స్థానిక సర్పంచ్ కేలేబు కుమారి, గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు ఆధ్వర్యంలో పీఎం జన్ మన్ గృహ లబ్ధిదారులకు గృహ నిర్మాణానికి సంబంధించి అవగాహన కల్పించారు. అలాగే గృహ నిర్మాణానికి సంబంధించి తగు సూచనలు సలహాలు చేసి మార్కింగ్ ఇవ్వటం జరిగింది. అనంతరం వారు లబ్ధిదారులతో మాట్లాడుతూ పీఎం జన్ మన్ గృహ నిర్మాణాలకు నిర్మాణాలు జరిగిన వెంటనే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేలేబి కుమారి, గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు, వర్క్ ఇన్స్పెక్టర్ పి చిట్టి పడాల్, గ్రామ పెద్దలు కె. భగత్రం, కె రాజ్ కుమార్, కే. జలంధర్, వి రామదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురవుతున్న కాశీపట్నం బస్సు సెంటర్

విశాలాంధ్ర-అనంతగిరి :మండల పరిధిలో మేజర్ పంచాయతీ అయినా కాశీపట్నం బస్సు షెల్టర్ కబ్జాకు గురవుతున్న కనీసం పట్టించుకునే నాధుడే కరువయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు. పంచాయతీ నడిబొడ్డులో ఉన్న ఈ బస్‌షెల్టర్‌కు అనుకొని ముందర మొత్తం అంతా ఆక్రమణ చేసే ప్రయాణికులకు ఇబ్బందులు గురిచేస్తున్నా రని పలువురు ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కాశీపట్నం బ్యాంకు ఉండడంతో అనేకమంది ప్రయాణికులు ఈ బస్ షెల్టర్ విశ్రాంతికి నిలయంగా ఉంది అలాంటిదే ఆక్రమణ గురైతే కనీసం పంచాయతీ పాలకులుగానే మండలస్థాయి అధికారులుగానీ ఎవరూ పట్టించుకోకపోవడం మరి దారుణం ఆయన విషయమని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలం కావడంతో బస్సులు ఆక్రమణకు గురవడంతో ప్రయాణికులు ఎక్కడ నిలబడాలి అర్థం కాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు ఈబస్సు షెల్టర్‌కు అనుకుని ఉన్న ఆక్రమణలను తొలగించి ప్రయాణికులకు షెల్టరు అందుబాటులకు తేవాలని పలువురు కోరుతున్నారు.

'సోమవరం గ్రామం'లో శరవేగంగా మురుగు కాలువ నిర్మాణ పనులు

అన్నవరం సర్పంచ్ సన్యాసిరావు, ఎంపీటీసీ సూరిబాబు

విశాలాంధ్ర-చింతపల్లి : మండలంలోని అన్నవరం పంచాయతీ సోమవరం గ్రామంలో మురుగు కాలువ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. 95 గడపలు ఉన్న సోమవరం గ్రామంలో పంచాయతీ నిధులతో సుమారు 150 మీటర్ల మురుగు కాలువ నిర్మాణ పనులను ఆ పంచాయతీ సర్పంచ్ పాంగి సన్యాసిరావు ఎంపీటీసీ సభ్యుడు సూరిబాబుల సమక్షంలో గుత్తేదారుడు పాంగి సింహాచలం చేపడుతున్న ఈ మురుగు కాలువ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ సన్యాసిరావు మాట్లాడుతూ గ్రామంలో రెండు వీధులకు గాను 95 గడపలు ఉన్నాయని, మురుగు కాలువలు లేకపోవడం వలన వర్షాలు కురిసిన ప్రతిసారి రహదారి కోతకు గురై సమస్య తలెత్తుతుందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని పంచాయతీ నిధులతో గ్రామంలో మురుగు కాలువల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ముందస్తుగా 150 మీటర్ల మురుగు కాలువ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు.

ఉద్యమ వీరుల విగ్రహాల ఏర్పాటుకు స్థలం కేటాయించండి

జిల్లా జాయింట్ కలెక్టర్‌ని కోరిన చింతపల్లి జెడ్పీటీసి బాలయ్య

విశాలాంధ్ర-చింతపల్లి : విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు, ఆదివాసీ ఉద్యమ వీరుల విగ్రహాల ఏర్పాటుకు చింతపల్లిలో స్థలం కేటాయించండని చింతపల్లి జెడ్పీటీసి పోతురాజు బాలయ్య శుక్రవారం గ్రీవెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్‌ని కోరారు. శుక్రవారం పాడేరులో గ్రీవెన్స్‌లో వివిధ సంఘాలు, రాజకీయ పార్టీల నేతలతో జాయింట్ కలెక్టర్ ని కలిసి 1922-24 మధ్యకాలంలో అప్పటి బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మన్యంలో అల్లూరి సీతారామరాజు పితూరు జరిగిందని, ఆ పోరాటంలో పాల్గొన్న అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని చింతపల్లిలో గతంలో మెట్టబంగ్లా దగ్గర ఏర్పాటు చేయడం జరిగిందని, అల్లూరి సీతారామరాజు విగ్రహం వివిధ ఆలయాలు ఉన్న స్థలం మీదుగా జాతీయ రహదారి వస్తున్నందున అల్లూరి విగ్రహాన్ని జాతీయ రహదారి నిర్మాణ పనులు చేపడుతున్న అధికారులు వేరే చోటకు తరలించాలని కోరుతూ కొంత నస్టపరిహారం ఇవ్వడం జరిగిందని, ఆ డబ్బుతో పాటు దాతల వద్ద మరికొంత డబ్బుని విరాళాలుగా సేకరించి ఆ పితూరిలో అల్లూరి సీతారామరాజు తో పాటు పాల్గొన్న మిగతా ఆదివాసి స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలు నెలకొల్పేందుకు చింతపల్లి ప్రధాన రహదారికి సమీపంలో 30 సెంట్ల ప్రభుత్వ స్థలమును కేటాయించాలని వినతి పూర్వకంగా జాయింట్ కలెక్టర్ ను కోరారు. ఈ సమస్యపై స్పందించిన జాయింట్ కలెక్టర్ తప్పకుండా స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు, అల్లూరి సీతరామరాజు గిరిజన సంక్షేమ సేవ సంఘం అధ్యక్షురాలు శ్యామల వరలక్ష్మీ, ఎఎస్ఆర్ గిరిజన సేవ సంఘం సభ్యులు మాకాడ బూరుగులయ్య పాల్గొన్నారు.

ఏపీ టూరిజం డైరెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన గిరిజన ఉద్యోగుల సంఘ నాయకులు

విశాలాంధ్ర-పాడేరు రూరల్ : ఆంధ్రప్రదేశ్ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు ని గిరిజన ఉద్యోగుల సంఘ నాయకులు శుక్రవారం పాత పాడేరు తన స్వగృహమందు మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మా తోటి ఉపాధ్యాయ వృత్తి నుండి తెలుగుదేశం పార్టీలో ఎదిగి ఏపీ టూరిజం డైరెక్టర్‌గా నియమితులవ్వడం చాలా ఆనందదాయకమని అన్నారు. గిరిజన ప్రాంత ప్రజల సమస్యల కోసం పోరాట పటిమతో వారి సమస్యలను గుర్తించే నాయకుడిని వారి సమస్యలకు పరిష్కారం చూపించే వ్యక్తిని, గిరిజనుల కోసం వారి హక్కుల కోసం గిరిజనుల అభివృద్ధి కోసం పోరాడేటటువంటి వ్యక్తిని, గిరిజనుల అందరిని ఐక్యం చేసిగిరిజనుల అభివృద్ధికి పాటు పడడంతో పాటువారికి జరిగే అన్యాయాలపై ఆదివాసులకు అన్యాయంపై గలమెత్తి వారికి న్యాయం చేకూరాలని పోరాటం చేసేటటువంటి వ్యక్తిని తెలుగుదేశం పార్టీ గుర్తించి వారికి తగిన స్థానం కేటాయించడంపై గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు హర్ష వ్యక్తం చేశారు. మీలాంటి వ్యక్తి గిరిజనుల కోసం పోరాడుతూ పదవులను కూడా వదులుకొని మా గిరిజనుల కోసం ఆదివాసుల అక్కులు చట్టాల కోసం ఆదివాసుల చట్టాలు కోసం పోరాడుతున్నటువంటి మీరు ఇంకా అత్యున్నత స్థాయికి ఎదగాలని, ఉన్నతమైనటువంటి పదవులు చేపట్టి గిరిజన ప్రాంతం అభివృద్ధికై కృషి చేయాలని వారు అన్నారు. అలాగే గిరిజన ప్రాంతంలో ఉన్న పర్యాటక ప్రాంతమంతా అభివృద్ధికై మీ వంతు కృషి చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ముక్కి శేషాద్రి, మట్టం సూర్యనారాయణ నాయుడు, తోటి ఉద్యోగులు, తెలుగుదేశం పార్టీ తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శి కోదా వెంకట సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను క్రమబద్ధీకరించాలంటూ వినతి

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావుకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని, అరకు పార్లమెంట్ టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి మండ్య గురుస్వామి తెలిపారు. విజయవాడలోని ఆత్మకూరులోని టిడిపి జాతీయ కార్యాలయంలో రాష్ట్ర టీఎన్టీయూసీ కమిటీ సమావేశం జరిగిందన్నారు. గిరిజన కార్మికుల సమస్యలతోపాటు ఉద్యోగులను సమస్యలను వివరించడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతంలో 15 ఏళ్లుదాటి అన్ని శాఖల్లో తాత్కాలిక ఉద్యోగులుగా గిరిజనులు పని చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయంలో వీరికి క్రమబద్ధీంచకుండా కాలయాపన చేసి మోసం చేసిందన్నారు. వీరి ఆందోళనలో టీఎన్టీయూసీ అండగా ఉండి మద్దతు ప్రకటించిందన్నారు. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని వినతి పత్రంలో పేర్కొవడం జరిగిందని ఆయన తెలిపారు.

జిల్లాలో ఏడాది పాటు మారిటోరియం ప్రకటించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఇటీవల వరుసగా వచ్చిన వరదలు, వాసలకు జిల్లా ప్రజలకు, రైతాంగానికి కలిగిన నష్టాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం జిల్లాను ప్రకృతి వైపరీత్యాల జిల్లాగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ నేపథ్యంలో శుక్రవార౦ కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జరిగిని జిల్లా కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో ఏడాది పాటు మారిటోరియం ప్రకటిస్తూ డిసిసి చైర్మన్ , జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం రైతులు రుణాలను రి- షెడ్యూల్ చేసుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మంజూరైన రుణాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేదల జీవన ప్రమాణాల మెరుగుకు బ్యాంకులు సహకారం అందించాలని సూచించారు. పంటలు నష్టపోయిన రైతులకు, కొత్త రైతులను గుర్తించి బ్యాంకులు రుణాలు అందించడానికి ముందుకు రావాలని బ్యాంకర్లను కోరారు. విద్యా రుణాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించి అవసరమైన వారికీ విద్యా రుణాలు మంజూరు చేయాలని కోరారు. బంగారు రుణాలు సక్రమంగా అందించడం లేదని గుర్తించిన కలెక్టర్ అందుకు కారణాలను ఆరా తీయగా పలు బ్యాంకు శాఖలలో స్ట్రాంగ్ రూములు లేనందున, అప్రైజర్ సమస్యలతో మంజూరుకు ఆటంకం ఉందని తెలిపారు. కలెక్టర్ స్పందిస్తూ ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులను వారి వారి ప్రాంతాలలో స్ట్రాంగ్ రూములు లేని బ్యాంకు శాఖలను గుర్తించి స్ట్రాంగ్ రూముల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా అప్రైజర్లను గుర్తించి తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలు రుణాలపై రైతులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని, అంతర్ పంటలకు రెండు రుణాలు ఇచ్చే అవకాశాన్ని వారికి తెలియజేయాలని సూచిస్తూ, వరితో పాటు కాఫీ, మిరియాలకు కూడా రుణాలు ఇప్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పశు క్రాంతి పథకం క్రింద, పాలు ఇచ్చే పశువులు, పిగ్గరి, చేపల బోటులకు రుణాలు అందించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానమంత్రి పథకాల కింద రుణాలు మంజూరు చేయాలన్నారు. మహిళలను లక్షాదికారులుగా తీర్చిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన లక్ పతి దీది పథకం కింద రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్లో మొదటి త్రైమాసికానికి 46 శాతం రుణాలు మంజూరు చేయడం పట్ల సంతృప్తి వ్యక్తపరిచిన కలెక్టర్ టర్మ్, ఇతర రుణాలు ఆశించిన స్థాయిలో లేనందున వాటిని తదుపరి త్రై మాసానికి విస్తృత పరచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రజా దర్బార్

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండలం, గొయిపాక పంచాయతీ కేంద్రంలో కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో "ప్రత్యేక ప్రజా దర్బార్" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమం వలన ప్రజలు నేరుగా తమ సమస్యలను ప్రజాప్రతినిధులకు చెప్పుకోవచ్చుని, వీలైనంతవరకు తమ దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తున్నామని అన్నారు. ఈ ప్రజా దర్బార్ లో ఎక్కువగా హౌసింగ్, పెన్షన్లు, రిటర్నింగ్ వాల్, మొదలగు వాటి గురించి వినతులు ఎక్కువగా వచ్చాయి. అంగన్వాడి సెంటర్స్ మంజూరు చేయాలని కొన్ని గ్రామాల ప్రజలు వినతిపత్రం ఇచ్చారు. వాటికి సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి గొయిపాక, బీరుపాడు, చిన్నగీసాడ, జర్న గ్రామపంచాయతీ ప్రజలు వచ్చి వారి వినతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.డబ్ల్యు.ఎం.ఏ జై.ఈ శేషగిరి, పశువైద్యాధికారి లక్ష్మణ్, పంచాయతీరాజ్ ఏ.ఈ కె మురళీధర్, ఆర్.డబ్ల్యు.ఎస్ ఏ.ఈ ప్రవీణ్, హౌసింగ్ నుండి రమేష్, విద్యాశాఖ నుండి వెంకటరావు, ట్రైబల్ వెల్ఫేర్ నుండి రవి బాబు, ఐ.సి.డి.ఎస్ సిడిపిఓ సుశీల దేవి, సూపర్వైజర్ ఈశ్వరమ్మ, మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్రావు, స్థానిక సర్పంచ్ కె.లక్ష్మి, నాయకులు సుందర్ రావు, రమేష్, శరత్, అనీష్, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీతానగరం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన త్రివిక్రమరావు



విశాలాంధ్ర-సీతానగరం : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి.త్రివిక్రమరావు శుక్రవారంనాడు బాధ్యతలు చేపట్టారు. ఆయన మెంటాడ మండలం నుండి ఇక్కడికి బదిలీపై విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ఉద్యోగుల సహాయ సహకారాలతో మండల పరిషత్తు అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలుచేసేందుకు కృషి చేస్తానన్నారు. బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో పార్వతీపురం వెళ్లి ఎమ్మెల్యే విజయ్‌చంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీపీ బలగ రమణమ్మ జడ్పిటిసి బాబ్జీలను కూడా కలిశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన త్రివిక్రమరావును మండల స్థాయి అధికారులు, మండల పరిషత్ ఉద్యోగులు, పలువురు సర్పంచులు, నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పెదంకలం గ్రామ సచివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై అందరినీ పరిచయం చేసుకున్నారు. ఇదిలాఉండగా ఇక్కడ ఇంతవరకు సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన చిన్నారావుకు భోగాపురం మండల పరిషత్ కార్యాలయానికి బదిలీకాగా ఆయన రిలీవ్ అయ్యారు. ఇంతవరకు జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన గోర్జి శేఖర్‌కు పెదపెంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీకాగా ఆయన రిలీవ్ అయ్యారు. కొత్తగా జూనియర్ అసిస్టెంట్ చుక్క రామినాయుడు విధుల్లో చేరారు.

మక్కువ ఎంపీడీవోగా స్వరూపరాణి బాధ్యతలు

విశాలాంధ్ర-మక్కువ : మక్కువ మండల పరిషత్ అధికారిగా డిడి స్వరూప రాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించరు గతంలో దెంకాడ మండలంలో పనిచేసే మక్కువ మండలానికి బదిలీపై వచ్చారు మక్కువలో పనిచేస్తున్న ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ బదిలీపై వేపాడ మండలం వెళ్లారు.

స్కిల్ డెవలెప్మెంట్ జాబ్‌మేలాలో 53 మంది ఎంపిక

విశాలాంధ్ర-కురుపాం : ఎపి స్కిల్ డెవలెప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేలాలో వివిధ ఉద్యోగాల కోసం 53 మందిని ఎంపిక చేశారు. శుక్రవారం కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జాబ్ మేలా నిర్వహించారు. జిల్లా నైపుణ్యాభి వృద్ధి అధికారి సాయి కృష్ణ చైతన్య వరుణ్ మోటార్స్, హెటిరో ఫార్మా, భారత్ ఫోన్ ఫే, టీం లీజు, ఫ్యూచర్ ఇండియా సెక్యూరిటి ప్రైవేట్ సంస్థల ప్రతినిధులతో కలిసి 273 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూ నిర్వ హించగా అందులో 53మంది ఎంపికైనట్లు తెలిపారు. యువతకు ఉపాధి కల్పనలో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా జాబ్ మేలా నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని యువత సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

ప్రజలకు మరింత మెరుగైన ఆర్టీసీ సేవలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రజలకు మరింత మెరుగైన ఆర్టీసీ సేవలు అందించేందుకు అంత కృషి చేయాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర కోరారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ లో కొత్త బస్సు ను ప్రారంభించారు. పల్లెలకు ఆర్టీసీ సేవలు మరింతగా విస్తరించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని ఆయన ఆర్టీసీ అధికారులు సూచించారు అనంతరం ఆర్టీసీ ఆవరణను పరిశీలించారు డిపో అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆర్టీసీకి పూర్వ వైభవం వచ్చేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఎమ్మెల్యే అన్నారు. ఈకార్యక్రమంలో డిపో మేనేజర్ ఈ ఎస్ కె దుర్గ, ఏపీపీటీడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు మరిపి శ్రీనివాసరావు టిడిపి నాయకులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

గిరిజన ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించాలి : కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం : వన్ దన్ వికాస్ కేంద్రాల ద్వారా గిరిజనులు ఉత్పత్తి చేసిన వస్తువులకు బ్రాండింగ్ కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదిశగా గిరిజన ఉత్పత్తులకు మంచి ప్యాకింగ్ చేసి వాటికి మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని వన్ దన్ వికాస్ కేంద్రాల పనితీరుపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వన్ దన్ వికాస్ కేంద్రాలన్నీ (వి.డి.వి.కె) బాగా పనిచేయాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో ఒక మోడల్ వన్ దన్ వికాస్ కేంద్రం ఉండేలా విడివికెలను తీర్చిదిద్దాలని కలెక్టర్ తెలిపారు. ఇందుకు అవసరమైన మెషినరీ, శిక్షణ తదితర అవసరాలను తమ దృష్టికి తీసుకువస్తే, వాటిని మంజూరుచేస్తామని వివరించారు. గిరిజనులు పండించిన పంటలకు అదనపు ఆదాయం సమకూరాలని, విడివికె ఉత్పత్తులకు మంచి ప్యాకింగ్ చేసి, వాటికి మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై.సత్యం నాయుడు, పార్వతీపురం, సీతంపేట ఐటిడిఎల ఏపీఓలు మురళి, చినబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్బుల కృషి అభినందనీయం : ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆరోగ్యం, సామాజిక కార్యక్రమాలకు కృషి చేస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు అభినందనీయులని ఎమ్మెల్యే విజయ్ చంద్ర కొనియాడారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నోబుల్ వాకర్స్ క్లబ్ సభ్యులతో కలసి ఆయన మార్నింగ్ వాక్ చేశారు. నిరంతరంగా సభ్యులు ఆరోగ్య సాధనకు దృష్టి సారించడం ఆదర్శనీయమని వారు నడుస్తూ మరి కొంతమందిని నడిపించడం అందరికీ ఆరోగ్యం పంచడమేనని అన్నారు. వారితో కలిసి కొంత సమయం ఆరోగ్య సాధన వ్యాయామాలు చేశారు. భవిష్యత్తులో మరింతమంది నడకకు రావడంతో పాటు సామాజిక కార్యక్రమాలను చురుకైన పాత్ర పోషించేలా మరింత కృషి చేయాలని సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యానవనంలో ఎకో పార్క్ అభివృద్ధికి సన్నాహాలు

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఎ పరిధిలోని హెచ్ఎంటిసి నర్సరీలో ఎకో టూరిజం కింద కాటేజీలు నిర్మించుటకు గల అవకాశాలపై శుక్రవారం నర్సరీని ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సంధర్భంగా నర్సరీ మొత్తాన్ని పరిశీలించి కాటేజీల ఏర్పాటుకు చర్యలు తీసుకొంటామని అన్నారు. దాంతో ఎకో పార్క్ ఏర్పాటుకు అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చినబాబు, పీహెచ్‌వో గణేష్, తదితరులు పాల్గొన్నారు.

కురుపాం ఎంపీడీవోగా ఉమామహేశ్వరి భాధ్యతలు

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం నూతన ఎంపీడీవో గా జె.ఉమా మహేశ్వరి శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేసిన ఎంపీడీవో ఎస్ అప్పారావు ఎల్.కోట బదిలీ పై వెళ్ళటం తో ఆయన స్థానంలో ఉమా మహేశ్వరి భాధ్యతలు చేపట్టారు. మండలంలోని ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరవేయడంలోనూ, మండల పరిషత్ అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు వెళతామని తెలిపారు.

ఎంపీటీసీల గౌరవ వేతనాలు విడుదల చేయాలి

విశాలాంధ్ర-కురుపాం : ఎంపీటీసీల గౌరవవేతనాలు వెంటనే విడుదల చేయాలని గిరిజన సంఘం నాయకులు, చెముడుగూడ ఎంపీటీసీ ఎం.రమణ ప్రభుత్వానికి అధికారులకు డిమాండ్ చేశారు. ఆయన కురుపాంలో పత్రికా విలేకరులతో మాట్లాడారు. నేటికీ ఎనిమిది నెలలు అవుతున్న ఎంపీటీసీలు గౌరవ వేతనం విడుదల చేయలేదని గత ప్రభుత్వ హయాంలో ఐదు నెలలు వేతనాలు బకాయిలు ఉండగా కూటమి ప్రభుత్వం వచ్చి మూడు నెలలు అవుతున్న నేటికీ ఎంపిటిసిలకు గౌరవ వేతనాలు విడుదల చేయకపోవడం ద్వారామని ఒక ప్రజా ప్రతినిధులకు రావలసినటువంటి వేతనాలే సకాలంలో అందకపోతే సామాన్య ప్రజలకు ఏవిధంగా సంక్షేమ పథకాలు అందుతాయో అర్థం కావడంలేదని కావున ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి తక్షణమే వేతనాలను వెంటనే విడుదల చేయాలని లేదంటే ఎంపీటీసీలతో ఆందోళన చేయవలసిన పరిస్థితి వస్తుందన్నారు.

వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యేకు విరాళం అందజేత

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని కోట సీతారాంపురంకు చెందిన అల్లు సూర్యనారాయణ తుఫాన్ బాధితుల కోసం 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్రకి శుక్రవారం అందజేశారు. విజయవాడ వరద బాధితులకు నియోజకవర్గంలోని టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున విరాళాలు అందజేయాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోటసీతారాంపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా వెంకటరమణ

విశాలాంధ్ర-వీరఘట్టం : వీరఘట్టం ఎంపీడీవోగా బి.వెంకటరమణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరఘట్టం మండలాన్నిఅభివృద్ధి పథంలో నడిపిస్తారని ఉద్యోగులు ప్రజలు సహకరించాలని కోరారు.

మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.P10/2024

కోరాడ కృష్ణవెంకట సంతోష్ కుమార్

...పిటిషనర్

And :

కాకల నీరజ వగైరాలు

... రెస్పాండెంట్స్

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇందలి పిటిషనర్ పై నెంబర్ ఇంసాల్వన్సీ పిటిషన్ దాఖలు చేసి అతనిని ఇన్సోల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరి యున్నారు. ఇందులకు యెవ్వరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల సదరు పిటీషన్ వాయిదా తే.15-10-2024దిన ఉదయం గం.10.30 ని.లకు శ్రీ కోర్టు వారి యెదుట హాజరు అయి తమ తమ అభ్యంతరములు తెలియ జేసుకోగలరు.

(శ్రీ కోర్టు వారి ఆదేశము ప్రకారము)

తిరుపతి పాణిగ్రాహి

అడ్వకేట్, బొబ్బిలి

సెల్ : 9440180660

సీసి రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర-అనంతగిరి : టోకూరు పంచాయతీ జాకరవలస గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో సీసి రోడ్డు పనులు ప్రారంభం శుక్రవారం సర్పంచ్ కిల్లో మోస్య ఆదోర్యంలో 2 రెండు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో టోకూరు గ్రామ పంచాయతీ మరిన్ని అభివృద్ధి పనులు కోసం నిధులు రాబట్టడానికి నావంతు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సారా దొన్ను ఉప సర్పంచ్ గెమ్మెల నర్సన్న మాట్లాడుతూ మావంతుగా ప్రభుత్వం నుంచి నిధులు తీసుకు రావడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సమర్ది రాముర్తి గ్రామ పెద్దలు నరాజి దొన్ను కొరుబారికి చంద్రావు అప్పలస్వామి నరాజి సురేష్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ లైబ్రరీగా అభివృద్ధి

విశాలాంధ్ర-సీతంపేట : శాఖా గ్రంథాలయ అభివృద్ధికి చర్యలు తీసుకొంటామని ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం సీతంపేటలోని శాఖా గ్రంధాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సంధర్భంగా గ్రంధాలయం చిన్నదిగా ఉండడం వలన ప్రస్తుత గ్రంధాలయాన్ని మండల మహిళా సమాఖ్య భవనంలోకి మార్చేందుకు గల అవకాశాలను పరిశీలించాలని అన్నారు. అదే విధంగా శాఖ గ్రంధాలయాన్ని డిజిటల్ లైబ్రరీగా అభివృద్ధి చేస్తూ అన్ని పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొంటామని ప్రాజెక్ట్ అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి.చిన్నబాబు, గ్రంధాలయాధికారి గణేష్, అసిస్టెంట్ రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు : ప్రజారోగ్యానికే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి.సంధ్యారాణి అన్నారు.శుక్రవారం పెదపదం పంచాయతీ కేంద్రంలో 55 లక్షల నిధులతో నిర్మించబోయే ఆరోగ్య ఉపకేంద్రం నకు శంకుస్థాపన గావించారు. మంత్రి అయిన తరువాత తొలిసారి పెదపదం గ్రామానికి రావడంతో గ్రామంలో ప్రజలు ఘనస్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో ఆమె మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం కోసం చంద్రబాబు ప్రభుత్వం వపనిచేస్తుందన్నారు.గ్రామాలలో ప్రజలకు ఏ చిన్న సమస్యవచ్చిన మెరుగైన వైద్యం అందేలా ఆసుపత్రులలో సౌకర్యాలను మెరుగుపరచడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 40 ఆరోగ్య ఉపకేంద్ర భవనాలు మంజూరు కాగా అందులో మన్యంజిల్లాకు 8 భవనాలు కేటాయించగా సాలూరు నియోజకవర్గానికి 4 మంజూరు అయ్యాయన్నారు.పెదపదం పంచాయతీని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తెదేపా వారిని గెలిపించాలని కోరారు.గ్రామానికి సాగునీరు,త్రాగునీరు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమం లో ఆమెతో పాటు మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్‌దేవ్,వైస్ ఎంపిపి రెడ్డి సురేష్,సర్పంచ్ రెడ్డి సుకన్య,మండల తెదేపా అధ్యక్షుడు ఆముదాల పరమేష్, ఎంపిడిఓ గొల్లపల్లి పార్వతి, తెదేపా నాయకులు మత్స శ్యామ్, ఐటిడిఏ డిఈఈ మణిరాజ్, ఏఈఈ బలివాడ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సవర భాష అభివృద్ధి చర్యలు

విశాలాంధ్ర- సీతంపేట : మన్యం ప్రాంతం న నవ్వడ గ్రామంలో ఈరోజు అనగా శుక్రవారం నాడు గిరిజన సోరా విద్యార్థులు పాఠశాలల నుండి దసరా సెలవుల కోసం ఇంటికి వచ్చిన సందర్భంలో తమ యొక్క ఆదివాసి పిల్లలందరూ ఇతర భాషలను నేర్చుకుంటున్న సందర్భంలో మన పుట్టు పూర్వం నుండి వాడుక భాషగా ఉన్న సోరా భాషను కూడా మర్చిపోకుండా ఉండడం కోసం అక్షరబ్రహ్మ వాలంటీర్స్ లకు ఏ వై ఎస్ డైరెక్టర్ అయినటువంటి కె. కామేశ్వరరావు గురువు శిక్షణ ఇవ్వటం జరిగింది అని తెలిపారు.శిక్షణ అయిన తరువాత వాలంటీర్స్ తమ తమ గ్రామాలకు చేరిన తరువాత తమకు అనుకూలమైన సమయంలో పిల్లలకు సోరా భాష, లిపి, క్రమశిక్షణ, గిరిజన సాంస్కృతి, సంప్రదాయం మిగలిన వాటి గురించి తమ గ్రామపిల్లలకుసంభోదించాలనిఆదేశించారు.

మన్యం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా విశ్వేశ్వరరావు

విశాలాంధ్ర-పార్వతీపురం/సీతానగరం : పార్వతీపురం మన్యంజిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా మమ్మల విశ్వేశ్వరరావు (సీతానగరం) జిల్లాలోని ఆర్యవైశ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఈనెల 6న పార్వతీపురంలో బాధ్యతలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మమ్ములతోపాటు జిల్లాకార్యదర్శిగా కోట సుబ్రహ్మణ్యం జిల్ల కోశాధికారిగా పశుమర్తి శేషులు, కార్యవర్గమంతా బాధ్యతలు స్వీకరించనున్నారు. మన్యం జిల్లాలోని సీతానగరం మండలానికి చెందిన మమ్ముల గతంలో సీతానగరం మండలంలోనేకాక ఉమ్మడి జిల్లాల్లో ఎన్నో పదవులు అలంకరించారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం సెక్రటరీగాను, జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా, సేవాదళ్ చైర్మన్‌గా పనిచేయడంతో పాటు వాసవిక్లబ్ లోకూడా ఎన్నో పదవులను అలంకరించారు. ఈనెల 6న ఆదివారం పార్వతీపురంలో వాసవి ఆర్యవైశ్య ఇందుపూరు వెంకటరావు కళ్యాణ మండపంలో ప్రమాణ స్వీకారం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి జిల్లాలోని ఆర్యవైశ్యులంతా పెద్దఎత్తున తరలి రావాలని ఆయన కోరారు. మమ్ముల విశ్వేశ్వరరావుకు ఈపదవి లభించడంపట్ల కుటుంబ సభ్యులు కనకరత్నం, మణికంఠ కృష్ణ కుమార్-పద్మజ, అజయ్ కుమార్ తోపాటు సీతానగరంకు చెందిన ఆర్యవైశ్యులు అరిశెట్టి సత్యనారాయణ, ఆరిశెట్టి గోవిందరావు, కూర్మదాసు లక్ష్మణరావు, కూర్మదాసు శ్రీనివాసరావు, వాసుదేవరావు, పసుమర్తి శ్రీను,గ్రంధి శ్రీను, దేముడు, మమ్ముల నారాయణరావు, మురళి, కె.వెంకటరాజు, కె.శ్రీనివాసరావు తదితరులతోపాటు మండల ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపార శ్రేయోభిలాషులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మండలం లచ్చిరాజుపేట గ్రామంలో శ్రీశ్రీ అభయాంజనేయ స్వామి అయ్యప్పస్వామి సమేత శ్రీ కాశీ అన్నపూర్ణ దేవి దేవాలయంలో ఆలయ నిర్మాణ ధర్మకర్త రొంపల్లి భగవాన్నాయుడు ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుచున్నాయి. అమ్మవారికి వేకువజామునుండి ప్రత్యేక అభిషేకాలు, ఉదయం 9గంటల నుండి నవ వర్ణ పూజా, తదుపరి చండీ హెూమం కార్యక్రమం, సాయంత్రం ఆరు గంటలనుండి అమ్మ వారికి కుంకుమర్చన పూజ జరుగుతుంది. ముఖ్యంగా దేవీ నవరాత్రులనే కాకుండా ప్రతి శుక్రవారం కూడా ఎంతో కొంతమందికి అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుంది. ఈ అన్నదాన కార్యక్రమానికి చుట్టుపక్క గ్రామాలు పుట్టూరు, మూడడ్ల వలస, దిబ్బగుడివలస, బందలుప్పి, తాళ్లబురిడి గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. అలాగే వారు అన్నదాన కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారన్ని అందిస్తూవుంటారు. శుక్రవారం దేవీ నవరాత్రుల సందర్భంగా చాలా ఎక్కువ మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లచ్చిరాజుపేట గ్రామ పెద్దలు, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు, యువత పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ 80 వసంతాల వేడుకలు

20వ రాష్ట్రవిద్య-వైజ్ఞానిక మహాసభల కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర-సీతానగరం : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ స్థాపించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 80వసంతాల వేడుకలు మరియు 20వ రాష్ట్రవిద్యా-వైజ్ఞానిక మహాసభలు ఈనెల 6, 7, 8 తేదీల్లో విజయనగరం జిల్లాలో జరుగుతాయని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి వెంకటనాయుడు తెలియజేశారు. శుక్రవారం నాడు స్థానిక ఎమార్సి ఆవరణలో ఈకార్యక్రమాలకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈమహాసభల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, విద్యావేత్తలు, వక్తలు పాల్గొంటారని తెలిపారు. ఈమహాసభల్లో ఏపీటీఎఫ్ సంఘలక్ష్యాలైన విద్యాప్రగతి, ఉపాధ్యాయ సంక్షేమం, సమాజ శ్రేయస్సు, మహిళా సాధికారిత ,పెన్షన్ విధానము, నూతన జాతీయ విద్యా విధానము, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై చర్చలు మరియు తీర్మానాలు ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమానికి పెద్దఎత్తున ఉపాధ్యాయులతోపాటు విద్యావంతులు, నిరుద్యోగులు, విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్. సత్యం నాయుడు, వెలగాడ రాము, బుడితి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పరిశోధనాస్థానం అధిపతి డాక్టర్ శివకుమార్ బదిలీ

ఉద్యాన పరిశోధన స్థానం అధిపతిగా బాధ్యతలు స్వీకరించిన చెట్టి బిందు.

విశాలాంధ్ర-చింతపల్లి : స్థానిక డాక్టర్ వై.యస్ ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం, ఉద్యాన పరిశోధనా స్థానంలో విధులు నిర్వహిస్తున్న డా.వి.శివకుమార్ బదిలీ అయ్యారు. ఉద్యాన శాస్త్రవేత్తగా, ఉద్యాన విశ్వవిద్యాలయం అధిపతిగా డాక్టర్ వైయస్సార్ ఉద్యాన పరిశోధన స్థానంలో చిరపరిచితునిగా ఉన్న ఆయనను ప్రభుత్వం సాధారణ బదిలీల్లో భాగంగా కొవ్వూరుకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం రిలీవ్ కావడంతో డాక్టర్ వైయస్సార్ ఉద్యాన పరిశోధన స్థానం, చింతపల్లిలో ఉద్యాన శాస్త్రవేత్తగా పనిచేస్తున్న చెట్టి బిందుకు చింతపల్లి ఉద్యాన విశ్వవిద్యాలయం, ఉద్యాన పరిశోధన స్థానం అధిపతిగా నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా బదిలీ అయిన డాక్టర్ పి శివకుమార్ దంపతులకు చెట్టి విందు ఆధ్వర్యంలో దుస్సాలువతో ఘనంగా సత్కరించి, సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు పలికారు. అనంతరం డాక్టర్ వైయస్సార్ ఉద్యాన పరిశోధన స్థానం అధిపతిగా చెట్టి బిందు బాధ్యతలు స్వీకరించారు.

హారదీప్ ఆచూకీ కోసం మారేడుమిల్లి యువకులు గాలింపు

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మారేడుమిల్లి మండలం జీయం వలస పంచాయతీలోగల స్థానిక జలతరంగని జలపాతం వద్ద గత నెల 22వ తేదీన నీటి ప్రవాహంలో గల్లంతయిన ఏలూరు ఆశ్రమం మెడికల్ కాలేజీకి చెందిన విద్యార్థి హరదీప్ ఆచూకీ కోసం మారేడిమిల్లి బొలెరో వాహన యూనియన్ సభ్యులు, రిసార్ట్స్ యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం గాలింపు చర్యలు చేపట్టారు. హరదీప్ తల్లితండ్రుల కోరిక మేరకు జలతంగిని నుండి పాములేరు వాగు వరకు కాలువను, కాలును అనుకున్న కొండలను మారేడుమిల్లి యువకులు అణువణువునా గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ హరదీప్ ఆచూకీ లభించకపోవడంతో యువకులు వెనుతిరిగి మారేడుమిల్లి- చింతూరు మెయిన్ రోడ్డుపై మోకాలు లోతు కలిగిన గుంతలను మారేడుమిల్లి యువకులు శ్రమదానంతో పూడ్చారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన మారేడిమిల్లి యువకులను స్థానికులు, పర్యాటకులు అభినందించారు.

మండల తహసీల్దార్‌ని కలిసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

విశాలాంధ్ర-పాలకొండ : మండలం నూతన తహసిల్దార్‌గా అధికార బాధ్యతలు చెపట్టిన ఆర్ మురళీకృష్ణను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకత్వం మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి అంజీర మొక్కను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు బహుకరించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న పాలకొండ పట్టణ పౌరహక్కుల వేధిక అధ్యక్షులు కణపాక చౌదరినాయుడు, రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గురుబిలి అప్పలనాయుడు,తోటపల్లి కాలువల ఆధునికరణ పనుల సాధన సమితి అధ్యక్షులు చెబోదుల లక్ష్మీనారాయణ, వావిలపల్లి రమణమూర్తి (సంఘం జిల్లా ఉపాధ్యక్షులు), కిమిడి రామ్మూర్తినాయుడు (కౌలురైతుల సంఘం జిల్లా అధ్యక్షులు), పామోటి వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రిని కలిసిన జనసేన నాయకులు పెంట తిరుపతిరావు



విశాలాంధ్ర-మక్కువ : రాష్ట్ర రాజధాని విజయవాడ క్యాంప్ కార్యాలయంలో మినిష్టర్ కొండపల్లి శ్రీనివాసు ని మండల నాయకులు పెంట తిరుపతిరావుమర్యాద పూర్వకంగా కలిశారు. వీరి వెంట గులిపిల్లి సింహాచలం, పార్వతీపురం నియోజకవర్గం జనసేన ఇన్చార్జి ఆదాడ మోహన్‌రావు పాల్గొన్నారు.

ఈవీ9, కార్నివాల్ లిమోసిన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిన కియా మోటార్స్

విశాలాంధ్ర-పాడేరు: ప్రముఖ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా భారతీయ ఆటోమొబైల్ రంగం తీరుతెన్నులను తన 2.0 నూతన విధానంతో ముందుకు వస్తున్నట్టు కియా ఇండియా గ్యాంగులీ చెప్పారు. వాహనంలో డిజైన్ మరియు సాంకేతికతను పెంపొందించడంపై కియా 2.0 దృష్టి కేంద్రీకరించిందన్నారు. ఇది భారతీయ ఆటోమొబైల్ పరిశ్రమలో మార్పునకు మార్గదర్శకంగా ఉంటుందన్నారు. దీనికోసం కియా సంస్థ ఈవీ9, కార్నివాల్ లిమోసిన్‌లను ప్రారంభించిందన్నారు. కియా టూ పాయింట్ ఓ అనేది కియా నవీకరించబడిన కనెక్టెడ్ కార్ ప్లాట్‌ఫామ్ అని, ఇది అనేక కొత్త విసూత్నతలకు తలుపులు తెరిచిందన్నారు. ఈవీ9, కార్నివాల్ లిమోసిన్‌లను వరుసగా తదుపరి స్థాయి కియా కనెక్ట్ 2.0తో భారతదేశ చలనశీలతను అనుభవించడాన్ని విప్లవాత్మకంగా మార్చడాన్ని 2.0 ట్రాన్స్ ఫార్మేషన్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కురుపాం : వాయుపుత్రా సేవా సంఘం ఆధ్వర్యంలో నేడు కురుపాంలో నిర్వహించే రక్తదాన శిభిరం ను యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం ప్రతినిధులు కోరారు. కురుపాం ఐటీసీ పెట్రోల్ బంక్ ప్రక్కనే నిర్వహించే రక్తధాన శిభిరం ను కేంద్ర మాజీమంత్రి వైరిచర్ల కిషోర్ చంద్ర దేవ్, మాజీ ఎంపీ ప్రదీప్ దేవ్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరీ, మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి, తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ దేవ్‌లు పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు.

చిన్నారుల మనో వికాసం కోసమే బాల వికాస కేంద్రాలు

సరస్వతీ విద్యా పీఠం ప్రాంత కార్యదర్శి జగదీష్

విశాలాంధ్ర-సాలూరు : ఏజెన్సీతో పాటు తీర ప్రాంత చిన్నారుల్లో మానో వికాసం కోసమే శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో బాల వికాస క్రేంద్రాలను నిర్వహిస్తున్నామని, కార్యకర్తలు (వాలంటీర్లు)తమ లక్ష్యాలను చేరుకోవాలని విద్యాపీఠం ప్రాంత కార్యదర్శి కొసనం జగదీష్ అన్నారు. శుక్రవారం ఉదయం మండలంలోని మామిడిపల్లి శ్రీసరస్వతీ శిశు మందిర్ కేంద్రంగా పలు గిరిజన గ్రామాల్లో నడపబడుతున్న సంస్కార కేంద్రాల వాలంటీర్ల ఒక్కరోజు శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. శ్రీ సరస్వతీ బాల వికాస కేంద్రాల ద్వారా చిన్నారులకు భారత దేశ ఔన్నత్యంతో పాటు మహా పురుషుల జీవిత గాధలను చెబుతూ సమాజానికి ఉత్తమ పౌరులను అందించడమే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అందుకు సమాజ(తల్లితండ్రుల)సహకారాన్ని కూడా తీసుకోవాలన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు తాము శిక్షణలో నేర్చుకున్న వాటిని పిల్లలకు నేర్పుతూ, అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు మీ పరిధి గ్రామాల్లో బాల వికాస మండలిని విజయవంతంగా నిర్వహిస్తూ ఉండాలన్నారు. నెలలో ఒకసారి మీరు నివసించే గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి పోషకులతో మాట్లాడాలన్నారు. ఏటా వచ్చే ప్రముఖుల జయంతుల తోపాటు పండగలను ప్రత్యేకంగా జరపాలని, వాటిలో గ్రామ పెద్దలను భాగస్వాములను కావించాలన్నారు. ఇలా చేయడం వల్ల మనదైన సంస్కృతీ, సాంప్రదాయాలకు దూరంగా ఉండేవారికి వీటిని అలవాటు చేసిన వారవుతారన్నారు. అదేవిధంగా ప్రతి కార్యకర్త శైక్షణిక ప్రముఖ్ చెప్పే వాటిని తప్పకుండా పాటిస్తూ, అమలు చేయాలన్నారు. తాము ప్రతినెల చేయాల్సిన పనులు, నేర్చుకోవల్సిన అభ్యాసాలు, చిన్నారులకు నేర్పవలసిన అంశాలు, సమాజంతో మమేకం కావలసిన విషయాలపై మాస్ యోజన అవసరమని, కావున ఆ విధంగా అంతా సంసిద్ధులు కావాలన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిన్నతనం నుండే పిల్లల్లో సంస్కారాన్ని నేర్పే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో పలు ఏజెన్సీ గ్రామాలతో పాటు తీర ప్రాంతాల్లో 38బాల సంస్కార కేంద్రాలను నిర్వహిస్తున్నామన్నారు. వీటి సంఖ్యను మరింతగా పెంచేందుకు యోజన చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం విజయనగరం విభాగ్ కార్యదర్శి బాలి విశ్వేశ్వరరావు, జిల్లా సేవా ప్రముఖ్ పొట్నూరు రమణ, బాల వికాస కేంద్రాల పరిశీలకులు గొట్టాపు శ్రీనివాసరావు, మామిడిపల్లి శిశు మందిర్ ప్రధాన ఆచార్యులు వేముల గౌరినాయుడు పాల్గొన్నారు.

ఘనంగా శరన్నవరాత్రి మహోత్సవాలు

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి యున్న ప్రముఖ ఇలవేల్పు, ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ శ్రీ శ్రీ పోలమాంబ అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి మహెూత్సవములు భాగంగా రెండవ రోజు అనగా తే 04-10-2024 ది విదియ శుక్రవారం శ్రీ గాయత్రీ దేవి అవతారం అలంకరణ లో ప్రత్యేక పూజలు జరిగినవి. ముందుగా శ్రీ అమ్మవారికి పసుపు కొమ్ములతో ప్రత్యేక అలంకరణ చేయడమైనది. తదుపరి గణపతి పూజ, పరివార దేవతల అందరకు హెూమం, శ్రీగాయత్రీ హెూమం, మండప పునః పూజ, గరిక హెూమం శ్రీ గణపతికి విశేష హోమ కార్యక్రమంలు అత్యంత వైభవోపేతంగా శాస్త్రోక్తంగా జరిగినవి. తదుపరి విశేష హెూమములు అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేయడమైనది. ఈ కార్యక్రమంలను విజయనగరం వాస్తవ్యులు బ్రహ్మశ్రీ కె శ్రీనివాస శర్మ చే నిర్వహించడం జరిగినది. సాయంత్రం విశేష హెూమములు జరిగినవి. ఈ విశేష కార్యక్రమాలలో అనేకమంది భక్తులు పాల్గొనిరి. భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి వి.విసూర్యనారాయణ గారి పర్యవేక్షణలో తగు ఏర్పాట్లు చేయడ మైనది. రేపటి దినం అనగా మూడవరోజు శనివారం శ్రీ అన్నపూర్ణ దేవి అవతారం శ్రీ అమ్మవారికి గాజులతో అలంకరణ తదుపరి రుద్రాభిషేకం, రుద్రహెూమములు జరుగును. కావున భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీఅమ్మవారి దివ్య ఆశీస్సులు పొందవలసినదిగా కోరుచున్నాను.

రాజవొమ్మంగి అటవీ రేంజ్ అధికారిగా ఉషారాణి

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి అటవీ రేంజ్ అధికారిగా ఉషరాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు,ఈమె అడ్డతీగల నుండి బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ రేంజర్‌గా చేసిన మడకం అబ్బాయి దొర సాధారణ బదిలీల్లో చింతూరు బదిలీ కావడంతో బాధ్యతలను ఉషరాణికి అప్పగించారు, కాగా నూతన అటవీ రేంజ్ అధికారి ఉషరాణికి ప్రజాప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

పశు పోషణ మనందరి బాధ్యత

పశువైద్యాధికారి అప్పన్నబాబు

విశాలాంధ్ర-గంగవరం : పశుపోషణ మన అందరి బాధ్యత అని నెల్లిపూడి గ్రామీణ పశు వైద్యశాల జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పరిశిక అప్పన్న బాబు అన్నారు. జంతు సంరక్షణ దినోత్సవం సందర్భంగా సూరంపాలెం, ముల్లేరు గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం కోరుకునే పోషకాహారం పశుపక్షాదులపై పడి ఉన్నామన్నారు. వాటి నుంచి లభించే గ్రుడ్డు, మాంసం వాటిని వ్యవసాయానికి వినిగేస్తున్నామని అన్నారు. తద్వారా ఆర్థికంగా ఆర్థిక అభివృద్ధిని సాధిస్తున్నామన్నారు. పశు సంపదను పరిరక్షించుకోవడం వల్లె ఇది సాధ్యమవుతుందన్నారు. వాటి ఆరోగ్యం, శ్రద్ధ వహించాలన్నారు. పశువులకు అనారోగ్యం కలిగినప్పుడు వెంటనే పశువుల ఆసుపత్రికి తీసుకువెళ్లాలని కాలంలో వైద్య సహాయం అందించాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. అంటువ్యాధులను అరికట్టవచ్చునని అన్నారు. పశు బీమా ద్వారా ఒకవేళ దురదృష్టవ శాత్తు పశువు చనిపోయిన యెడల బీమా కంపెనీ పరిహారం చెల్లిస్తోందని తెలిపారు మరియు జంతు హింసా నివారణ చట్టం 1960 గురించి రైతులు లకు వివరించారు.

పండుగ సీజన్‌లో అమేజాన్ గోల్డ్ వోచర్స్‌తో రాయితీలు

విశాలాంధ్ర-పాడేరు : ఈ పండగ సీజన్ సమీపిస్తున్నందున, కార్పొరేట్లు తమ ఉద్యోగులు వ్యాపార భాగస్వాములతో ఇచ్చే బహుమతులకు అమెజాన్ గోల్డ్ వోచర్స్ అన్ని విధాల మేలని ఆసంస్థ ప్రతినిధి వెల్లడించారు. పైన్ ల్యాబ్స్ భాగస్వామంతో ప్రారంభించబడిన అమేజాన్ గోల్డ్ వోచర్ పరిపూర్ణమైన కార్పొరేట్ గిఫ్టింగ్ పరిష్కారం అన్నారు. ఇది గోల్డ్‌తో అనుసంధానమైన పెట్టుబడిని అమేజాన్ పేతో పాటు కలుపుతుందని, టీమ్స్‌కు ప్రోత్సాహకాల కోసం లేదా క్లైంట్లను ప్రశంశించడాన్ని వ్యక్తీకరించడానికి, ఈ పండగ సీజన్ లో కార్పొరేట్ గిఫ్టింగ్ గా అమేజాన్ గోల్డ్ వోచర్స్ ను ఉపయోగించడం లాభదాయకమన్నారు. అమేజాన్ గోల్డ్ వోచర్లను ప్రముఖ ఫిన్ టెక్ కంపెనీ పైన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (పైన్ ల్యాబ్స్)చే జారీ చేసాయని, సంప్రదాయబద్ధమైన గోల్డ్ వోచర్లు వలే కాకుండా, అమేజాన్ గోల్డ్ వోచర్ అనేది విలక్షణమైన ప్రీపెయిడ్ డాక్యుమెంట్‌గా చెప్పారు.

ప్రతి పల్లెకు బిటి రహదారులు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వీరఘట్టం : ప్రతి పల్లెకు బీటి రహదారుల నిర్మాణ పనులు చేపడుతామని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు.శుక్రవారం మండలంలోని చిట్టి పూడివలస, యు.వెంకంపేట గ్రామాలకు ఉపాధి హామీ పథకంతో రూ.కోటి 70 లక్షలతో బీటీ,సిసి రహదారుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.గత ప్రభుత్వ పాలనలో ఏ గ్రామానికి కూడా రహదారి నిర్మాణ పనులు చేపట్ట లేదని,ఈ కారణంగా పల్లె ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఆయన అన్నారు .కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి పల్లె ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాందన్నారు.పల్లె ప్రజల ప్రశాంతంగా ప్రయాణించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో నిర్మించిన రహదారులను గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎక్కడ కూడా అభివృద్ధి పరచలేదని స్పష్టం చేశారు.ఏ గ్రామంలో అయినా రహదారుల అధ్వానంగా ఉన్నాయని తమ దృష్టికి తీసుకొస్తే రహదారుల్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కుమిలి పాపమ్మ, ఎంపీటీసీ జి విశాలాక్షి ,పార్టీ సీనియర్ నాయకులు పి కృష్ణమూర్తి నాయుడు, ఎన్.పండురంగా మండల అధ్యక్షులు ఉదయాన ఉదయ్ మండల అధ్యక్షులు ఉదయాన ఉదయ్ భాస్కర్,సీతంపేట ఐటిడి ఈ ఈ సింహాచలం, జేఈ కె నాగభూషణ్, జామి లక్ష్మీనారాయణ, బల్ల హరిబాబు, కే .లక్ష్మణ్, పి. నాగేశ్వరరావు, యామక అప్పలనాయుడు, ఎం వెంకటరమణ, మత్స వెంకటరమణ, వి.శ్రీనివాసరావు, ఎల్ చంటి, పి వెంకటరమణ , జి.హరి, కే దామోదర్ ,కార్యకర్తలు, అభిమానులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితుడుకి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

రూ.20,000/- జరిమానా

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా చినమేరంగి పోలీసు స్టేషనులో 2019వ సంవత్సరంలో నమోదైన హత్యాయత్నం కేసులో నిందితుడుకు పార్వతీపురం ఎ.ఎస్.జె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఎస్. అరుణ 7 సంవత్సరముల జైలు శిక్షతో పాటు రూ.20,000/-లు జరిమానాను విధిస్తూ శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం పెదమేరంగి గ్రామానికి చెందిన పల్లా ధర్మారావును అదే గ్రామానికి చెందిన ముద్దాయి అయిన బంటు లోకనాథంఏనాని పాతకక్షలు కారణంగా ధర్మారావు తలపై, మర్మాంగం పై గాయపరిచాడని ఫిర్యాదు చేయగా అతని పిర్యాదు మేరకు చినమేరంగి పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెం.71/2019, యు/ఎస్ 307, 326 ఐపిసి గా అప్పటి ఎస్ఐ బి. శివప్రసాద్ కేసు నమోదు చేశారని, అనంతరం ఈ కేసును అప్పటి ఎల్విన్ పేట సిఐ డి.వి.జె రమేష్ కుమార్ దర్యాప్తు చేసి నిందితుడుని అరెస్టు చేసి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారన్నారు. ఈ కేసులో ప్రాసిక్యూషను పూర్తయ్యే విధంగా చినమేరంగి పోలీసువారు చర్యలు చేపట్టగా, నిందితుడుపై నేరారోపణలు రుజువు కావడంతో సదరు నిందితుడుకి 7 సంవత్సరముల జైలు శిక్ష మరియు 20,000/- రూపాయల జరిమానా విధిస్తూ సీనియర్ సివిల్ జడ్జి ఎస్. అరుణ తీర్పు వెల్లడించారని తెలిపారు. ఈ కేసులో నిందితుడు పై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు గొర్లి వెంకటరమణ గారు వాదనలు వినిపించగా, పాలకొండ డిఎస్పీ ఎం.రాంబాబు గారి పర్యవేక్షణలో చినమేరంగి ఎస్ఐ పి. అనీష్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ సిహెచ్. లలిత, సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పర్చారన్నారు. ఈ కేసులో నిందితుడుకి శిక్షపడే విధంగా పోలీసువారి తరుపున వాదనలు వినిపించిన స్పెషల్ పిపి గొర్లి వెంకటరమణను, అప్పటి దర్యాప్తు అధికారి సిఐ డివిజె రమేష్ కుమార్, ఎస్ఐ బి. శివప్రసాద్, చినమేరంగి ఎస్ఐ పి. అనీష్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ సిహెచ్. లలితలను జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి అభినందించారు.

దుమ్ము, ధూళికి దూరంగా ఓ మంచి హోటల్

విశాలాంధ్ర-కూనవరం : హడావిడిగా రోడ్ల పక్కన నిలబడి ఏదో ఒక టిఫిన్ లాగించేసే వారి అవసరాన్ని అర్జెంటుని క్యాష్ చేసుకోవాలనుకునే వ్యాపార ధోరణికి భిన్నంగా కూనవరం భాస్కర ఫంక్షన్ హాల్ యాజమాన్యం రోడ్డుకి, దుమ్ము ధూళికి దూరంగా ఒక చక్కని హెూటల్‌ని ప్రారంభించింది. ఇక్కడ స్థానికులకే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి పాపికొండల విహారయాత్రలకు వెళ్లే యాత్రికు లను దృష్టిలో పెట్టుకొని రుచికరమైన టిఫిన్లు, వెజ్ నాన్ వెజ్ స్నాక్స్‌తో పాటు విశ్రాంతిగదులు ఏసీ రూములు కూడా ఏర్పాటు చేసినట్లు ప్రొప్రైటర్ గర్నేటి ఆనంద్ తెలిపారు. దీనికి సంబంధించి శుక్రవారం గ్రామస్తులతో లాంఛనంగా హెూటల్‌ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

విశ్వనాథపురంలో ప్రబలిన డయేరియా

- దయేరియా లక్షణాలతో ఇద్దరు మృతి
- భయాందోళనలో విశ్వనాథపురం గ్రామస్తులు
- గ్రామాన్ని సందర్శించిన మాజీ డిప్యూటీ సీఎం రాజన్న దొర, డిఎంఅండ్‌హెచ్ఓ





విశాలాంధ్ర-పాచిపెంట : మండలంలో గల విశ్వనాథపురంలో దయేరియా వ్యాధి ప్రబలి పలువురు అస్వస్థకు గురు కాగా దయేరియా వ్యాధి లక్షణాలతో ఇద్దరు మృత్యువాత పడ్డారు. గ్రామంలో గురువారం నుండి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. దయేరియా వ్యాధి లక్షణాలతో బాధపడుతున్న ఏడుగురిని సాలూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు తరలించినట్లు వైద్యాధికారి జి వెంకటరమణ తెలిపారు. విశ్వనాథపురం గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మరో ఏడుగురు దయేరియా వ్యాధిగ్రస్తులకు చికిత్సలు అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు విషయం తెలుసుకున్న డిఎం అండ్ హెచ్ ఓ విజయ పార్వతి గ్రామాన్ని సందర్శించి వ్యాధి లక్షణాలకు గురైన పరిస్థితులపై గ్రామస్తులు నడిగి తెలుసుకున్నారు. నీటి శాంపిల్స్ తీసి నిర్ధారణకు పంపించినట్లు తెలిపారు. ప్రోగ్రాం అధికారి రఘు గ్రామాన్ని సందర్శించి విషయం తెలుసుకున్నారు .దయేరియా వ్యాధి తగ్గే వరకు గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర గ్రామాన్ని సందర్శించి దయేరియా వ్యాధి ప్రబలడానికి గల కారణాలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. దయేరియా వ్యాధి తగ్గేవరకు గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. మెరుగైన వైద్య శిబిరం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. దయేరియా వ్యాధి లక్షణాలతో మృత్యువాత పడిన పి సీతన్న (78) లంక బంగారమ్మ (76)వయసు పైబడిన కారణంగా మరణించినట్లు పాచిపెంట వైద్యాధికారి జి వెంకటరమణ తెలిపారు వీరు ఇరువురు వ్యాధి లక్షణాలతో మెరుగైన వైద్య చికిత్స కోసం విశాఖపట్నం కేజీహెచ్‌కి తరలించినప్పటికీ మృత్యువాత పడినట్లు గ్రామస్తులు తెలిపారు. పి సీతన్న ఒడిస్సా నుండి చుట్టరికం కోసం విశ్వనాథపురం వచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. వ్యాధి లక్షణాలు కనిపించన ఏడుగురిని మెరుగైన వైద్య చికిత్స కోసం సాలూరు కమ్యూనిటీ హెల్త్ సెంటరుకి తరలించామని మరో ఏడుగురికి గ్రామములోనే చికిత్స అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. వ్యాధి లక్షణాలపై నీటి శాంపిల్స్ సేకరించామని తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు తగ్గేంతవరకు వైద్య శిబిరాలు కొనసాగుతాయని పాచిపెంట వైద్యాధికారి వెంకటరమణ తెలిపారు.